మన అంకుశం
అవినీతిపై అక్షర సమరం
సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 315 | గురువారం 25 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# బాబు ష్యూరిటీ..
# జాబు గ్యారెంటీ



- మెగా డీఎస్సీ సూపర్‌హిట్ చేసి చూపించాం
- ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుంది
- నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలి
- అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టాం
- ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరు
- ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు







**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తు చేశారు. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నానన్నారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీ పెట్టి 1,96,619 - మిగతా2లో



# తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

- భక్తుల రద్దీ, క్యూలైన్ నిర్వహణ, తక్షణ సమస్యల నివారణ చర్యలు
- పర్యవేక్షణకు సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి ప్రారంభించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు





**అంకుశం ప్రతినిధి తిరుమల సెప్టెంబర్ 25**

తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు నూతన వసతి సముదాయం అందుబాటులోకి వచ్చింది. ఉపరాష్ట్రపతి గౌరవ శ్రీ సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నూతన వసతి సముదాయాన్ని (వేంకటాద్రి నిలయాన్ని) ప్రారంభించారు. పీఏసీ 5ను రూ.102 కోట్ల వ్యయంతో టీటీడీ నిర్మించింది. ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా వచ్చిన భక్తులకు వసతి కల్పించేందుకు గానూ నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనం ద్వారా ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా నిర్మించారు. ఈ నూతన వసతి సముదాయంలో 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ సెంటర్ 5 ను తీర్చిదిద్దారు. అలాగే ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించేందుకు వీలుగా కల్యాణ కట్టను కూడా ఈ పీఏసీ 5 ప్రాంగణంలో టీటీడీ ఏర్పాటు చేసింది. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా - మిగతా2లో

# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం



- పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది
- వారు దేశ ప్రజలను దోచుకున్నారు
- నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది
- మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది
- దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం
- ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్టీ సంస్కరణలు అమలయ్యాయి

# కేటీఆర్ అరెస్ట్ తప్పదు..
# కవిత పంచాయతీ వేరే అంశం

- 'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం
- గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది
- సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం
- జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం
- సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. సర్వేలో ఎవరు ముం దుంటే వారికే సీటు అని క్లారిటీ ఇచ్చారు. కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏడాది కాలం లో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మం త్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగు తోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం. నియోజకవర్గంలో సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల్లో ఎవరు ముం దుంటే వారికే టికెట్ దక్కుతుంది. అక్టోబర్ నాలుగో తేదీన 22 మంది - మిగతా3లో

# మెట్రో నష్టాలు..
# తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి



- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చింది
- దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం
- హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి దిల్లీ**

హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో - మిగతా3లో

# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం



**బన్స్వారా:** '11 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు తెలుసు. పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది. వారు దేశ ప్రజలను దోచుకున్నారు. నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది. వారి కోపానికి కారణం కూడా ఇదే. 2017లో మేము జీఎస్‌టీని తీసుకువచ్చాం. దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం. ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి. దేశం 'జీఎస్‌టీ బచత్ ఉత్సవ్' జరుపుకుంటోంది' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పేర్కొన్నారు. గురువారం రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ రూ.1,22,100 విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. 2014లో నాకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, 18 వేల గ్రామాలలో ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవు. ప్రధాన నగరాలు గంటల తరబడి విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయి. గ్రామాల్లో 4-5 గంటల విద్యుత్ సరఫరాతో రోజు గడిచేది. 2014లో మా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకుంది. భారతదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్ అందించాం. మేము 2.5 కోట్ల ఇళ్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. నవరాత్రులలోని 4వ రోజున మాతా త్రిపుర సుందరి భూమి అయిన బన్స్వారానికి వచ్చే అవకాశం లభించింది. అమ్మవారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను' అని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన-2025ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జరిగే ఈ మెగా ఈవెంట్ సెప్టెంబర్ 25 నుండి 29 వరకు జరగనుంది. దీనిలో ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక, ఆవిష్కరణలు ప్రదర్శితం కానున్నాయి. అనంతరం ప్రధాని మోదీ రాజస్థాన్‌ను సందర్శించి, బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పీఎం కుసుమ్ లబ్ధిదారులతో కూడా ఆయన సంభాషించారు. రూ.42,000 కోట్ల విలువైన అణుశక్తి విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది దేశంలోని భారీ అణు విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా నిలిచిపోనుంది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!



భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డిలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి 1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్‌ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## కేటీఆర్ అరెస్ట్ తప్పదు..

## కవిత పంచాయతీ వేరే అంశం

-**మొదటిపేజీ తరువాయి**

అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపొచ్చు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయతీ. కాంగ్రెస్‌తో కవితకు ఏంటి సంబంధం. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్ రెడ్డిది రెండున్నర ఏళ్ల నుంచి గత ప్రభుత్వం రికార్డు చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియో సంస్థకు గత ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు. క్లియర్ ఆధారాలు ఉన్నాయి' అని చెప్పుకొచ్చారు.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి

-**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు. "భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది. కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు.

## బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ



-**మొదటిపేజీ తరువాయి**

ఉద్యోగాలిచ్చామని పేర్కొన్నారు. ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరని మండిపడ్డారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు.. కానీ, ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేశ్ టీంను అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వెల్లడించారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చి... ధరలు తగ్గించారని అన్నారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది... కానీ తెదేపా ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చామని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్- టీచరు మీటింగులు నిర్వహిస్తున్నాం.. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని అన్నారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా... ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. నారా లోకేశ్.. నో బ్యాగ్ డే విధానం తెచ్చారని ఇది వినూత్నంగా ఉందన్నారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం.. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు... ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని వెల్లడించారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేశ్ ఛాలెంజ్‌గా తీసుకున్నారన్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తులకు నూతన వసతి సముదాయం

-**మొదటిపేజీ తరువాయి**



ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వసతి గృహం బుకింగ్ కౌంటర్ లో బుకింగ్ జరుగుతున్న విధానాన్ని అధికారులు వివరించారు. తొలి వసతి బుకింగ్ టోకెన్ ఓ భక్తురాలికి సీఎం చంద్రబాబు అందించారు. తిరుమల పోటులో కొత్తగా తీసుకువచ్చిన ప్రసాదం తయారీ కోసం వినియోగించే సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. అనంతరం ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వేస్ట్ కలెక్షన్ (వ్యర్థాల సేకరణ) యంత్రాన్ని ఇరువురు నేతలు ఆసక్తిగా పరిశీలించారు.

### టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు ఐసీసీ సెంటర్

### ఐసీసీ సెంటర్ ను పరిశీలించిన సిఎంచంద్రబాబు

తిరుమలలో పీఏసీ - 5ను ప్రారంభించిన అనంతరం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఐసిసి సెంటర్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హెఆర్డీ అండ్ ఐటీ మంత్రి నారా లోకేష్, రెవిన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషీన్ లెర్నింగ్ సాయంతో నిరీక్షణలో ఎంత మంది భక్తులు ఉన్నారో గుర్తించి అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతామని సంబంధిత అధికారులు వివరించారు. అలాగే భక్తుల వేచి ఉండే క్యూ కాంప్లెక్సుల్లో భక్తి భావన పెంపొందించేలా ఆధ్యాత్మిక వీడియోలను, శ్రీవారి చరిత్రను ప్రదర్శించాలని సిఎం ఆదేశించారు. తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించిన సీసీ కెమెరాల సాయంతో అలిపిరి నుంచే రద్దీ హీట్ మ్యాప్ లను గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీవారి ఏడుకొండలు ఏడు రంగులతో గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మానసిక ప్రశాంతత ఆలయాలలో మాత్రమే ఉంటుందని, ఆలయాల నిర్మాణాలకు, నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీంతో పాటు టీటీడీ నిర్వహణలోని అన్ని దేవాలయాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రులు నారా లోకేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో వి. వీరబ్రహ్మం, సివీఎస్వో శ్రీ మురళీకృష్ణ, టిటిడి బోర్డు సభ్యులు, సీఈ టివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలున్నాయి..

## అప్రమత్తంగా ఉండండి

-**మొదటిపేజీ తరువాయి**

ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఏక్ దిన్ -ఏక్ గంట- ఏక్ సాత్ కార్యక్రమంలో
# మంత్రి తండ్రి వాసంశెట్టి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి

- సామూహిక శ్రమదానంతో పచ్చదనం, పరిశుభ్రత
- ప్లాస్టిక్ నిర్మూలన మన లక్ష్యం కావాలి





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 25:** సామూహిక శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ పిలుపుమేరకు స్థానిక కృత్తి వెంటి పేర్రాజు పంతులు కళాశాలలో ఏక్ దిన్- ఏక్ గంట- ఏక్ సాత్ పేరుతో సామూహిక శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 2 జాతిపిత గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం స్వచ్ఛత ఉత్సవములు నిర్వహణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జూనియర్ కళాశాల ప్రాంగణంలో సామూహిక శ్రమదానం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత తోనే మంచి ఆరోగ్యం, మంచి సమాజం అనే నినాదంతో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, వ్యాపార సంస్థలు, వివిధ సంఘాల మహిళలు, విద్యాసంస్థలు అందరు భాగస్వాములై ఒక గంట పాటు శ్రమదానం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణాలు, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. చెత్త లేని సమాజం నిర్మించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శ్రీకాంత్, కళాశాల సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, చందమామ వాసు, కవల నానాజీ, కొట్టువాడ హరిబాబు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు లో రహదారుల నిర్మాణానికి 90కోట్లు ఇవ్వండి








- లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి 5సబ్ స్టేషన్లు మంజూరు చేయండి
- మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, గొట్టిపాటికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి
- సర్దార్ గౌతులచ్చన్న వారసుడు శ్యాంసుందర్ శివాజీని కలిసిన ఎమ్మెల్యే సునీత
- శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం సందర్భంగా పసుపు రంగు చీరలో అసెంబ్లీకి హాజరు

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 25:** రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పలువురు మంత్రులను ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆమె మంత్రులు, పలువురు ప్రముఖుల్ని కలుస్తూ బిజీ బిజీగా గడిపారు. దేవీ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారి రోజు వారీ అలంకరణలో భాగంగా అసెంబ్లీకి పసుపు రంగు చీర ధరించి హాజరయ్యారు. రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలనే నిర్ణయం మేరకు గురువారం రోజు అమ్మవారికి శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం ఉన్న నేపథ్యంలో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి వెళ్లారు. టి.డి.జనార్ధన్ రచించిన ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం-సజీవ చరిత్ర పుస్తకాన్ని ఎమ్మెల్యే సునీతకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1984సంవత్సరం ఆగష్టు నెలలో ఏర్పడిన 32రోజుల సంక్షోభం పై ఈ పుస్తకాన్ని రచించారు. మరోవైపు స్వతంత్ర సమరయోధుడు, సర్దార్ గౌతులచ్చన్న వారసుడు, శ్రీకాకుళం జిల్లా, సోంపేట, పలాస నియోజకవర్గాల నుంచి 6సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రజా నాయకుడు, గౌతు శ్యాంసుందర్ శివాజీని ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో శ్యాంసుందర్ శివాజీని కలవగా.. ఆయన ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. పలు అంశాల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల మీద మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు ప్రధాన రహదారుల నిర్మాణానికి 90 కోట్ల నిధులను కేటాయించాలని ఆర్.అండ్.బి శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డిని కోరారు. ప్రజలు తమ వ్యవసాయ వస్తువులను సమీప మార్కెట్ యార్డులకు రవాణా చేసేటప్పుడు, అలాగే ఈ మార్గంలో వెళ్లే ప్రయాణీకులు 4ప్రధాన రహదారుల్లో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు. అనంతపురం బైపాస్ నుంచి కనగానపల్లి రోడ్డు, కనగానపల్లి నుంచి చిగురుచెట్టు రోడ్డు, ధర్మవరం నుంచి కళ్యాణదుర్గం వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డు, ఈనాడు కార్యాలయం నుంచి చిగిచెర్ల రోడ్లకు 90కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసి 5సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో న్యామద్దల, మద్దలచెరువు, దాదులూరు, సోమల దొడ్డి, ఆలమూరు గ్రామాలలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీని వలన పంటలు పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. గతంలో నియోజకవర్గానికి 9 కొత్త సబ్‌స్టేషన్ల మంజూరు చేయాలని కోరామని.. వాటిలో ఈ 5 సబ్‌స్టేషన్లు ఇప్పుడు అత్యవసరంగా మారాయన్నారు. మంత్రి సునీత విజ్ఞప్తులపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు...

## శ్రీ వటపత్ర సాయి అలంకారంలో స్వామివారు



.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 25 (అంకుశం పత్రిక): దసరా పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నాల్గవ రోజయిన గురువారం స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ వటపత్ర సాయి అలంకారంలో వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని అర్చనలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. తోట బాలయ్య కుటుంబ సభ్యులు ఉభయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి దేవతో వెంకటేష్ 1 ఉభయం, దర్శి కృష్ణమూర్తి 2 ఉభయం పూజలు నిర్వహించారు. రాత్రి మైదుకూరు సుధీర్ బృందంచే నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ అధ్యక్షులు చాటకొండు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు విశ్వనాధుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి విశ్వనాధుల జనార్ధన్, కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## రామస్వామి తండా లో నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 25:** హిందూపురం టీడీపీ పార్లమెంట్ సోషల్ మీడియా మహిళా కో ఆర్డినేటర్ కనా వత్ హేమలత భాయ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం రామస్వామి తండా లో జరిగిన నూతన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేసిన నూతన విధానం చాలా బాగుంది అన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈనెల 27న బాలకృష్ణ చేతుల
# మీదుగా గొల్లపూడి ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం..



- ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్..



**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 25:** విజయవాడ ఉత్సవంలో భాగంగా: గొల్లపూడి సమీపంలోని మైదానంలో ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎటువంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలను సమన్వయంతో పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాళ్లు, విద్యుత్, భద్రత, పార్కింగ్, ప్రజా సౌకర్యాలపై నిర్వాహకుల నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకున్న ఎంపీ కేశినేని శివనాథ్, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా సన్నాహాలు చేయాలని సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. బాలకృష్ణ రాక సందర్భంగా ఎటువంటి లోపం లేకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా సూచించారు. శ్రేయస్ మీడియా అధినేత శ్రీనివాస్‌తో ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లపై సమీక్ష చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, కుటుంబాలతో వచ్చే సందర్శకులకు వినోదాత్మకంగా, ఆకర్షణీయంగా ఉండేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విజయవాడ ప్రజలకు ఈ ఎగ్జిబిషన్ ఒక విశేష అనుభూతిని కలిగించేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ ఎగ్జిబిషన్ విజయవాడలో సాంస్కృతిక, వినోద వేదికగా నిలవనుంది. కుటుంబాలు, యువత, పిల్లలకు ప్రత్యేక ఆకర్షణలతో ఈ ప్రదర్శన విజయవాడ ప్రజలకు చిరస్మరణీయ అనుభవాన్ని అందించబోతోంది.. అని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గొల్లపూడి అధ్యక్షుడు నూతలపాటి నారద, బిజెపి మైలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, టిడిపి లీగల్ సెల్ నాయకులు యెర్నేని వేదవ్యాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

- ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు.



**అంకుశం న్యూస్ ప్రకాశం సెప్టెంబర్ 25:** ప్రకాశం జిల్లాలోఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోయాయి. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలో ఉన్న చెరువులు, బావులు, కాలువల్లో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరగొచ్చని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. చిన్నారులు, విద్యార్థులు, యువకులు తమ విలువైన ప్రాణాలను సరదా కోసం ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు, జలాశయాలు, నీటి ప్రవాహ ప్రాంతాల్లో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించి, ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకున్నా ఇతరుల ఒత్తిడికి లోనై నీటిలోకి దిగకుండా అడ్డుకోవాలని సూచించారు.

**ఈతకు వెళ్లే ముందు పాటించవలసిన జాగ్రత్తలు:-**
నీటిలోతు ఎంత ఉందో సురక్షితమైన విధానాలతో అంచనా వేయాలి. (కర్ర, పరికరం, పొడవైన వస్తువు) నీటి ప్రవాహం తక్కువగా ఉన్న ప్రాంతాలలో మాత్రమే ఈతకు ప్రయత్నించాలి.లిమద్యం సేవించి నీటిలోకి దిగడం అత్యంత ప్రమాదకరం.లివిహార యాత్రల సమయంలో లోతు తక్కువ ప్రాంతాల్లో మాత్రమే స్నానం చేయాలి.లిచెరువులు, బావులు, కాలువల్లో ప్రమాదాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈత రాకున్నా, స్నేహితుల బలవంతం చెయ్యరాదు. ఇటీవల వర్షాల దృష్ట్యా జిల్లాలో అనేక ప్రాంతాల్లో నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరిందని, అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాల పరిరక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు.

## చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్లలో వేయండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**అంకుశం ప్రతినిధి నంద్యాల, సెప్టెంబర్ 25:-** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణం దేవనగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) బాలుర వసతి గృహం-1లో "ఏక్ దిన్...ఏక్ గంట...ఏక్ సాత్" స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం - 2025లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వసతి గృహ ప్రాంగణాన్ని శుభ్రపరచి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించామని తెలిపారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కలిపి మొత్తం 108 ఉన్నాయని, వీటన్నిటిలో కూడా ఇలాంటి శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా శానిటేషన్ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఒక గంట సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని చెప్పారు. అలాగే కొంతమంది తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేస్తున్నారని, అది మంచిపద్ధతి కాదని, అందరూ చెత్తను ఖచ్చితంగా డస్ట్‌బిన్లలో వేసే అలవాటు చేసుకోవాలని సూచించారు. అందజేస్తామని,సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, వసతి గృహ వార్డెన్లు, మున్సిపల్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 25:** పాఠశాల విద్యార్థులు చదువుకునే దశ నుంచి సాంకేతికతపై దృష్టి సారించాలని ఒకేషనల్ ఉపాధ్యాయురాలు మౌనిక అన్నారు. రాప్తాడు ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులు క్షేత్రస్థాయిలో అవగాహన పెంచుకునేందుకు ప్రసన్నాయపల్లి గ్రామంలో ఉన్న వీవీఆర్ ఇండస్ట్రీస్ సందర్శించారు. అక్కడ రబ్బరు, ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసే విధానంపై కంపెనీ యజమాని వర్థిరెడ్డి విశ్వేశ్వరరెడ్డి వివరించారు. భవిష్యత్తులో స్వయం ఉపాధి కోసం చిన్న చిన్న కంపెనీలు పెట్టుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.

## పుట్లమాంబ దేవి ని దర్శించిన టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 25:** ధర్మవరం నేసే పేట పుట్లమాంబ దేవాలయం లో దసరా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ బెంగుళూరు నుండి విచ్చేసి ఈ వేడుకలు లో పాల్గొన్నారు. నిర్వాహకులు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ గిర్రాజు నాగేష్, జి. ప్రసాద్, కోటం రవి లను అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**: ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలి**

**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అంకుశం న్యూస్ అనంతపురము, సెప్టెంబర్ 25 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజలు ప్రతి ఒక్కరూపర్యావరణ పరిరక్షణ, మన పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తెరగాలి అని, ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం అనంతపురము రూరల్ మండలంలోని కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ (ఒకరోజు. ఒక గంట.. అందరూ కలిసి..) కార్యక్రమంలో కక్కలపల్లె సర్పంచ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని శంకర్, సీఈఓ జిల్లా పరిషత్ శివశంకర్, డీపీఓ నాగరాజు నాయుడు, ఎస్ఈ ఆర్.డబ్ల్యు.ఎస్ సురేష్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 500 పైచిలుకు గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలలో ఒకేసారి ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఒకరోజు చేయవలసినది కాదని, మన ఇంట్లో మనం ఎలా శుభ్రం చేసుకుంటామో.. అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇది ప్రభుత్వం మాత్రమే కాదు మన అందరి బాధ్యత అన్నారు. ప్రతిరోజు ఒక గంట, కొంత సమయం ఇంట బయట కూడా శుభ్రం చేసుకోవాలని, పరిశుభ్రత చేయడంలో మున్సిపల్ వర్కర్లకు ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు. మన జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మొక్కలను నాటడం జరిగింది, నాటడమే కాదు వాటిని పరిరక్షించాలన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 15 రోజులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు అందరూ స్వచ్ఛత హీ సేవా.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణహిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో మమేకమై కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి చెత్తను ఏరవేశారు. అంతకు మునుపు పిల్లిగుండ్ల కాలనీ, కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీ సీతారాముల వారి గుడి సమీపంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, సంపూర్ణ పోషన్ అభియాన్ కింద పౌష్టికాహార మాసోత్సవాల స్టాల్ ను కలెక్టర్ సందర్శించి, పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అక్కడే మొక్కను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవి, తహసిల్దార్ మోహన్ కుమార్, ఎంపీడీవో దివాకర్, ఆర్ఐ సందీప్, పంచాయతీ సెక్రెటరీ ఇదయతుల్లా, రెడ్ సంస్థ భానుజా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అయా శాఖల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో 300 మెగావాట్ల

# సౌర విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధాని వర్చువల్ శంకుస్థాపన

**- 1047 ఎకరాలలో భారీ ప్రాజెక్ట్ - ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి.**

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**





**అంకుశం న్యూస్ పుట్టపర్తిరామగిరి, సెప్టెంబర్ 25:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం మధ్యాహ్నం రాజస్థాన్ రాష్ట్రం బాన్సువార నుంచి వర్చువల్ విధానంలో శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలో 1047 ఎకరాలలో నిర్మించనున్న 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి - SECI) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు పునరుత్పాదక ఇంధనంలో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని అధికారులు పేర్కొన్నారు. రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్, సెకి ఈడి శివ శంకర్ నాయుడు, తాసిల్దారు రవి, సెకి అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు.లి వర్చువల్ గా సోలార్ మెగా పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేసిన అనంతరం... కార్యక్రమం సభా వేదికలో తెలుగు, ఇంగ్లీష్, హిందీలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టరు ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబుతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ: - రామగిరి మండలంలో 1047 ఎకరాలలో 300 మెగావాట్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు నేడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిచే వర్చువల్ గా శంకుస్థాపన చేసుకోవడం మనందరికీ సంతోషదాయకం. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజనరీ లీడర్. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అన్ని రంగాలలో మన ఆంధ్రప్రదేశ్ ముందుండాలని ఆయన ఎప్పుడు ఆకాంక్షిస్తుంటారు. అది ఆటో రంగం ఫార్మా రైతాంగం కు డబల్ డిజిట్ గ్రోత్ వ్యవసాయం, ఉద్యానవనం, సిరి కల్చర్, పాడి పరిశ్రమ రంగాలు, వీటితోపాటు స్వచ్ఛతలో కూడా అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ముందుండాలని ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి కి మనమందరం తోడ్పాటు అందించి మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్లీన్ అండ్ గ్రీన్ 2024 పాలసీని కూడా ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇందులో దేశంలోని అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయి. రెన్యువబుల్ ఎనర్జీలో మన ఆంధ్రప్రదేశ్ ఒక పయనీరుగా ఉంది. ఇప్పటివరకు రాష్ట్రం మొత్తం మీద దాదాపు 5 వేల మెగా సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటున్నాం. అందులో ఇంచుమించుగా అధిక భాగం మన సత్యసాయి అనంతపురం జిల్లా నుంచి ఉత్పత్తి అవుతోంది. రాబోయే రోజుల్లో ప్రామాణికంగా పదివేల మెగావాట్ల దిశగా ఎనర్జీలో ప్రపంచంలోనే సత్యసాయి జిల్లా ఒక ల్యాండ్ మార్క్ గా మారెందుకు కృషి చేస్తున్నాం.

ఈ సందర్భంగా సోలార్ ఏర్పాటులో బాగా కృషిచేసిన అచీవర్స్ కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

అలాగే కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ తో పాటు బహుమతులను కూడా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

# సేవ్ ఆర్డీటీ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

**- ఆర్డిటి పరిరక్షణ పోరాటాలకు అఖిలపక్షం మద్దతు**







**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 25 :** ఆర్డిటి పరిరక్షణకై ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం నందు జరిగిన ఆర్డీటి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డాక్టర్ ఆదిశేషులు సాకే వినయ్ అధ్యక్షతన జరిగింది.ఆర్ డి టి పరిరక్షణ కమిటీ ఉద్యమ కార్యాచరణకు ఏకగ్రీవంగా. జరిగింది ఈ అఖిలపక్ష సమావేశానికి బిజెపి మినహాయించి అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి యువజన సంఘాలు ఆర్డిటి క్లస్టర్లు హాజరై ఆర్డిటి సంస్థను రక్షించుకోవడం కోసం కేంద్ర కార్యాలయాల ముట్టడి, రైలు రోకో,జాతీయ రహదారుల దిగ్బంధం, జిల్లా బంద్, కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణకు ముక్తకంఠంతో సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దశాబ్దాలుగా విద్య, వైద్యం, వికలాంగుల సహాయం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో ప్రజాసేవలు అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు ఆగిపోకూడదన్న సంకల్పం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరణ (FCRA Renewal) చేయకపోవడం వల్ల ఆర్డీటీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వేలాది పేదల జీవనోపాధిపై పడే ప్రభావం గురించి సమావేశంలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. గత కొన్ని నెలలుగా ప్రజలు అనేక ఉద్యమాలు, ర్యాలీలు, నిరసనలు, వినతి పత్రాలు సమర్పించినా కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తమైంది కీలక నిర్ణయాలు ఉమ్మడి జిల్లా సేవ్ ఆర్డీటీ అఖిలపక్ష కమిటీకి అనుబంధంగా ధర్మవరం నియోజకవర్గ కమిటీను ఏర్పాటు చేశారు.ఈ కమిటీ ద్వారా వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.ఈ నెల 29వ తేదీన కేంద్ర కార్యాలయాలు - పోస్ట్ ఆఫీస్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాల వద్ద ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేసి, పోరాటాన్ని మరింత బలంగా కొనసాగించనున్నట్లు తెలియజేశారు కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమాన్ని ప్రజల ఆత్మీయ సహకారంతో ఆర్డీటీ సేవలను కాపాడుకునే దిశగా ఈ అఖిలపక్ష ఉద్యమం ముందుకు సాగుతుందని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

## పరిశుభ్రత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**

**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 25:** మండలంలోని 26 గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భానురేఖ, డిప్యూటీ ఎంపీడీఓ సాకే ప్రేమ్ కుమార్ తో కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏ గంట ఏక్ సాత్ (రోజులో ఒక గంట) సంబంధించి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ప్రజలు ఇంట్లోని చెత్తను వీధుల్లో పడేయకుండా పారిశుధ్య కార్మికులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అచ్యుతానంద బాబు, జూనియర్ అసిస్టెంట్ పార్వతి, సచివాలయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు ను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 25:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,మాజీ మంత్రివర్యులు,సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఉన్నారు.

## ఏడిద పరిసరాల్లో రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 25:** మండలంలోని ఏడిద, పరిసర గ్రామాలకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ డిఈఈ కే రత్నాలరావు తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏడిద విద్యుత్ సబ్ స్టేషన్లో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. అందువల్ల గురువారం శుక్రవారం రోజుల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. ఈ సమయంలో సబ్‌స్టేషన్‌లో బే ఎక్స్టెన్షన్ పనులు, పాత బ్రేకర్ స్థానంలో కొత్త బ్రేకర్ మార్చడం జరుగుతున్నందున, ఏడిద, ఏడిద సీతానగరం, ఏడిద సావరం, ఏడిద కొత్తూరు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెద్దపీట


**-డాక్టర్ శివకృష్ణ**



**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబరు 25:** మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని డాక్టర్ శివకృష్ణ అన్నారు. గురువారం గొల్లపల్లి గ్రామంలో స్వస్థనారీ స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు వివిధ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించామన్నారు. అవసరమైన వారికి తగిన వైద్య సేవలందించేందుకు సిఫారసు చేశామన్నారు. బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సర్పంచ్ హనుమంతరెడ్డి, ఏఎన్ఎం శ్రీదేవి, ఎం.ఎల్.హెచ్.పి చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు

**టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సోషల్ మీడియా టీం**




**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 25:** అనంతపురం జిల్లాఅనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులుగా చేస్తున్న కుట్రలు ఆగడం లేదు. తాజాగా ఆయన పేరు మీదుగా సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి పోస్టులు పెడుతున్నారు. దీనిని గుర్తించిన ఎమ్మెల్యే దగ్గుపాటి సోషల్ మీడియా టీం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే కార్యక్రమాలు ట్విట్టర్ లో పోస్ట్ చేస్తున్న క్రమంలో ఈ ఫేక్ అకౌంట్లు కనిపించాయి. వెంటనే గుర్తించి సోషల్ మీడియా టీం సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ అకౌంట్ ద్వారా పెట్టిన పోస్టులను ఎమ్మెల్యే పరిశీలించిన తర్వాత అవి తన పోస్టులు కాదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. దీంతో సోషల్ మీడియా టీం సభ్యులు ప్రజలకు, కార్యకర్తలకు ఈ సమాచారాన్ని తెలియజేశారు. అనంతరం ఈ విషయంపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒరిజినల్ ట్విట్టర్ అకౌంట్ Prasad Daggupati @PrasadDOfficial గా ఉందని.. కానీ 'Daggupati Prasad @Prasadoficial అని ఫేక్ ID క్రియేట్ చేసి అందులో సంబంధంలేని విషయాలను పోస్ట్ చేస్తులు చేసినట్టు సీఐకి వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగానే గొడవలు సృష్టించడానికి ఇలా చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఫేక్ అకౌంట్లను తొలగించి వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫేక్ ఐడీ నుంచి వస్తున్న పోస్టులకు ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. వీటిని ఎవరూ నమ్మవద్దని ప్రజలను, టీడీపీ కార్యర్తలను కోరారు. ఇటు పోలీసులు కూడా ఈ నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసిన వారి కోసం దర్యాప్తు చేపట్టారు.

## దసరా ఉత్సవాల్లో కాత్యాయిని దేవి అవతారం...

**- అసెంబ్లీలో సందడి చేసిన పరిటాల సునీత మంత్రి సవితమ్మ పల్లె సింధూర రెడ్డి బండారు శ్రావణి**

**- మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలంతా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు.**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్:25:** దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులందరూ గురువారం పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి మహిళా ఎమ్మెల్యేలు అక్షరాల పాటించించారు. శరన్నవరాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే మహిళా మంత్రులు సవితా ,గుమ్మడి సంధ్యారాణి ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి పరిటాల సునీత బండారు శ్రావణి మిర్యాల శిరీష దేవి, ,గల్లా మాధవి, రెడ్డప్పగారి మాధవి ,భూమా అఖిలప్రియ ,అదితి విజయలక్ష్మి ,నాగ మాధవి ,గౌతు శిరీష, దివ్య ,గౌతు చరిత ,చౌడేశ్వరి ,పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది. ఇలా రోజు మహిళా ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా దుర్గా దేవి నవరాత్రుల సమయంలో ఇష్టమైన దుస్తుల్లో అసెంబ్లీకి హాజరుకావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ మహిళా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.